# Preparation for NAAC Peer Team Visit - Presentation of Departmental Profiles

తేది:11.07.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో న్యాక్ గుర్తింపు పొందడానికి తగిన సన్నాహాలు జరుగుతున్నాయి. వర్శిటీ ఇంటర్నల్ న్యాక్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారి సమక్షంలో విశ్వవిద్యాలయంలోని ప్రతి శాఖకు సంబంధించిన ప్రొఫైల్‌ను తెప్పించుకుని కమిటీ హాలులో పరిశీలిస్తున్నారు. ప్రతి శాఖ అధ్యక్షులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖ గురించి వివరిస్తున్నారు. న్యాక్ కమిటీ కోఆర్డినేటర్ ఆచార్య శ్రీనివాసకుమార్, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య నారాయణప్ప, డీన్ ఆచార్య కె.శారద గారిల సమక్షంలో శాఖాధ్యక్షులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపిన వివరాలను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇస్తూ న్యాక్‌కు సిద్ధం చేస్తున్నారు.

